



# మన దునియా

RNI Number TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.


మన దునియా

9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 268 | ఏప్రిల్ 15 బుధవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-



# భూపాలపల్లి సంక్షేమ శాఖలో నకిలీల మాయ..!?




- తప్పుడు సర్టిఫికెట్లతో ఇంచార్జి డిసిపిఓ గా బాధ్యతలు
- డి డబ్ల్యు ఓ కనుసైగలోనే సంక్షేమ శాఖలో నకిలీల రాజ్యం
- కలెక్టర్ ను సైతం తప్పుదోవ పట్టిస్తున్న ఆ శాఖ ఉన్నతాధికారి
- కావాలనే రోజుకో మలుపు తిప్పుతున్న డి డబ్ల్యూ ఓ
- విజిలెన్స్ రిపోర్టులో వాస్తవాలు వెలుగులోకి వచ్చిన చర్యలు తీసుకోవడంలో విఫలం
- ఆముదాల ఆంధానికి ఆశపడే అండగా నిలిచిన వైనం!?
- విచారణ రిపోర్టుకు విలువ లేదంటూ జిల్లాలో సెటర్లు

## మోదీకి ట్రంప్ ఫోన్... 40 నిమిషాల పాటు సంభాషణ

ఈ సంవత్సరం వీరిద్దరు ఫోన్‌లో మాట్లాడుకోవడం ఇది మూడోసారి



- ద్వైపాక్షిక సహకారం సాధించిన పురోగతిపై చర్చించినట్లు వెల్లడి
- పశ్చిమాసియా ఉద్రిక్తతలు, హర్మ్యూజ్ జలసంధిపై చర్చించామన్న మోదీ

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దాదాపు 40 నిమిషాల పాటు ఫోన్‌లో సంభాషించుకున్నారు. ఈ సంవత్సరం వీరిద్దరు ఫోన్‌లో మాట్లాడుకోవడం ఇది మూడోసారి. పశ్చిమాసియాలో ఫిబ్రవరి 28న ఉద్రిక్తతలు ప్రారంభమైనప్పటి నుంచి వారిద్దరు మాట్లాడుకోవడం ఇది రెండోసారి. తాజాగా, తనకు ట్రంప్ నుంచి ఫోన్ కాల్ వచ్చిందని ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. మిత్రుడు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి తనకు ఫోన్ కాల్ వచ్చిందని పేర్కొన్నారు. వివిధ రంగాలలో అమెరికా, భారత్ ద్వైపాక్షిక సహకారం సాధించిన గణనీయమైన పురోగతిని

## ఎండల్లో బయటకు రావొద్దు..

ప్రజలకు మంత్రి సీతక్క సూచనలు

మన దునియా,హైదరాబాద్,ఏప్రిల్ 14



ఎండల్లో బయటకు రావొద్దని ప్రజలకు తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు. రాష్ట్రంలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశం


(మిగతా 2వ పేజీలో..)


## వ్యూహం మార్చిన గులాబీ పార్టీ?

పార్టీ కార్యచరణ పై మాజీ మంత్రి కేటీఆర్, కీలక ప్రకటన!

మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 14



తెలంగాణలో కారు పార్టీ నేతలకు, ప్రజలకు అదో ఎమోషన్. 13 ఏళ్ల పాటు ఉద్యమ పార్టీగా, మరో ఎనిమిదేళ్ల పాటు ప్రభు త్వాన్ని నడిపిన పార్టీగా టీఆర్ఎస్‌కు ఘన చరిత్ర ఉంది. తెలంగాణ ప్రజలతో బలమైన అను బంధాన్ని ఏర్పరచుకుంది. నీళ్లు, నిధులు,


(మిగతా 2వ పేజీలో..)


## రేవంత్ వ్యాఖ్యలు అంబేడ్కర్ ఆశయాలకు వ్యతిరేకం: కిషన్ రెడ్డి

మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 14

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. ఈరోజు (మంగళవారం) ఢిల్లీ వేదికగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ,


(మిగతా 2వ పేజీలో..)




మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## ఎండల్లో బయటకు రావొద్దు..

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటకు రావొద్దని పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల మధ్య పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. బయటకు వస్తే టోపీ, తలపాగా తప్పనిసరిగా ధరించాలని దిశానిర్దేశం చేశారు.!ఎండదెబ్బ ప్రమాదమని.. ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. అధికారులు గ్రామాలు, పట్టణాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ స్థాయిలో తాగునీటి సౌకర్యాలను కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే, ఉపాధి హామీ కార్మికులకు ప్రత్యేక సూచనలు చేశారు. పనిస్థలాల్లో తాగునీటి వసతి ఏర్పాటు తప్పనిసరని తెలిపారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో పని చేసే ప్రాంతాల్లో ఆయా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కార్మికుల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు..

## రేవంత్ వ్యాఖ్యలు అంబేడ్కర్ ఆశయాలకు వ్యతిరేకం: కిషన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు.

**వారు ఎక్కడి నుంచి పోటీ చేశారు..?**

బీజేపీ నేత లక్ష్మణ్ వలస పోయారని సీఎం అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ బుద్ధితో నడిపిస్తే, రేవంత్ రెడ్డి డబ్బులతో నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కి అధికారికంగా కోశాధికారిగా పని చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. డీలిమిటేషన్‌తో ఎన్ని సీట్లు పెరుగుతాయనేది పార్లమెంట్ సమావేశాల్లో తెలుస్తుందని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి హైబ్రిడ్, జీడీపీ పరంగా సీట్లు పెరగాలని అంటున్నారని, ప్రపంచలో ఇది ఎక్కడా లేదని అన్నారు. అలాంటప్పుడు అసెంబ్లీ సీట్లు ఆదిలాబాద్, ఖమ్మంలో తగ్గిస్తారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు.హైదరాబాద్‌లో మాత్రమే సీట్లు పెంచుతారా..? అనేది సీఎం చెప్పాలని నిలదీశారు. 70 శాతం రెవెన్యూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచే వస్తోందని తెలిపారు.

**రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలి..**


దేశంలో రాహుల్ గాంధీ తర్వాత అంతటి మేధావి రేవంత్ రెడ్డేనని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా సీఎం మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి తప్పుడు మాటలు మాట్లాడొద్దని, వాస్తవాలు మాట్లాడాలని సూచించారు. సీఎం వ్యాఖ్యలు బాబా సాహెబ్ అంబేడ్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలని కిషన్ రెడ్డి హితవు పలికారు..

## మోదీకి ట్రంప్ ఫోన్... 40 నిమిషాల పాటు సంభాషణ

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షించినట్లు తెలిపారు. అన్ని రంగాల్లో ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. పశ్చిమాసియాలోని పరిస్థితులపై కూడా తమ మధ్య చర్చ జరిగిందని వెల్లడించారు. హర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచడం, స్వేచ్ఛగా, సురక్షితంగా నిర్వహించడం ఎంత అవసరమో నొక్కి చెప్పామని మోదీ పేర్కొన్నారు. కాగా, అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలం కావడం, పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు మరింత తీవ్రమైన నేపథ్యంలో వీరిద్దరు మాట్లాడుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## మరో రెండ్రోజుల్లో అమెరికా-ఇరాన్ రెండో విడత చర్చలు: ట్రంప్



అమెరికా, ఇరాన్ మధ్య మరోసారి చర్చలు ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాబోయే రెండ్రోజుల్లోనే ఈ పరిణామం చోటుచేసుకోవచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చర్చలు పాకిస్థాన్‌లో జరిగేందుకే తాము మొగ్గు చూపుతున్నట్లు ఆయన తెలిపారు. న్యూయార్క్ పోస్ట్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ విషయం వెల్లడించారు. "రాబోయే రెండ్రోజుల్లో ఏదైనా జరగవచ్చు. మేము అక్కడికి (పాకిస్థాన్‌కు) వెళ్లడానికే మొగ్గు చూపుతున్నాం" అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ చర్చల విషయంలో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ అద్భుతంగా పనిచేస్తున్నారని, ఆయన అద్భుతమైన వ్యక్తి అని ప్రశంసించారు. అందుకే మళ్లీ అక్కడికే వెళ్లే అవకాశం ఉందని అన్నారు. ఇటీవల వారాంతంలో పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్ వేదికగా అమెరికా-ఇరాన్ దేశాల మధ్య చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బఘేర్ ఘలీబాఫ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. అయితే, ఆ చర్చల్లో ఎలాంటి ఒప్పందం కుదరలేదు.మరోవైపు, టెహ్రాన్, పాకిస్థాన్ మధ్య సందేశాలు మార్పిడి జరిగినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా తెలిపింది. కానీ, అమెరికాతో మలివిడత చర్చలు జరపడంపై తమ వద్ద ఎలాంటి సమాచారం లేదని స్పష్టం చేసింది. దీంతో చర్చల పునరుద్ధరణపై ఉత్కంఠ కొనసాగుతోంది.

# వ్యూహం మార్చిన గులాబీ పార్టీ?

(మొదటి పేజీ తరువాయి)

నియామకాల సెంటిమెంట్‌తో స్వరాష్ట్ర సాధనకు 2001 ఏప్రిల్ 27న టిఆర్ఎస్ ను స్థాపించారు కేసీఆర్.ఈ ప్రయాణంలో ఎన్నో ఆటు పోట్లు ఎదురైనా.. టీఆర్ ఎస్ జెండానే నమ్ముకున్నా రు. చివరికి లక్ష్యాన్ని చేరుకున్నారు. స్వరాష్ట్ర కల సహకారం తర్వాత ఉద్యమ పార్టీ కాస్త రాజకీయ పార్టీగా మారింది. టీఆర్ఎస్ పేరు తోనే ఎన్నికల్లో ప్రజల్లోకి వెళ్లారు కేసీఆర్. 2014 , 2018 ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చింది. టీఆర్ఎస్ అంటే తెలంగాణ... తెలంగాణ అంటే టీఆర్ఎస్‌గా అనేంతగా కారు పార్టీ నేతలు పదేపదే చెబుతూ వచ్చారు.కేసీఆర్ మదిలో జాతీయ రాజకీయాల్లోకి వెళ్లాలనే ఆలోచనతో బీఆర్ఎస్‌కు బీజం పడింది. 2022 అక్టోబర్ 22న టీఆర్ఎస్ పేరును బిఆర్ఎస్ గా మారుస్తూ పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. జాతీయ రాజకీయాల్లో కీలకంగా ఉండాలని వివిధ రాష్ట్రా లలో బిఆర్ఎస్ పేరుతోనే పోటీ చేయాలని నిర్ణయం తీసుకొని మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాల పర్యటన చేశారు కేసీఆర్. తెలంగాణలో హ్యా ట్రిక్ కొట్టి దేశ రాజకీయాల్లో క్రియాశీలంగా వ్యవహరించాలన్న కేసీఆర్ వ్యూహం బెడిసికొట్టింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ అధికారాన్ని కోల్పోయింది. పార్లమెంటు ఎన్నికల్లో కూడా జీరో స్థానానికి బిఆర్ఎస్ పరిమితమైంది. దీంతో తెలంగాణ రాజకీయాలు ఆసక్తిగా మారాయి.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రధాన పార్టీలు ఇప్పటి నుంచే ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి. బిఆర్ఎస్ పార్టీ కార్యాచరణ పై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈరోజు తెలంగాణ భవన్లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో కేటీఆర్ పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పిం చారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ... ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు పార్టీ అధినేత కేసిఆర్ హాజరు కాబోతున్నారని, 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఈ రెండు కార్యక్రమాలు అయ్యాక మే, జూన్,నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటాలను ట్రాక్ ఎక్కించబోతున్నట్లు ఆయన వెల్లడించారు.

# భూపాలపల్లి సంక్షేమ శాఖలో నకిలీల మాయ..!?

**మన దునియా,జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో:ఏప్రిల్ 14**

భూపాలపల్లి సంక్షేమ శాఖలో నకిలీల మాయ..?

భూపాలపల్లి జిల్లా సంక్షేమ శాఖలో నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారం సంచలనం రేపుతోంది. తప్పుడు ధృవపత్రాలతోనే డిసిపిఓగా బాధ్యతలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. డీడబ్ల్యూఓ కనుసైగలోనే శాఖలో నకిలీల రాజ్యం కొనసాగుతోందని సిబ్బంది వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ వ్యవహారంలో ఉన్నతాధికారుల పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా కలెక్టర్‌ను సైతం తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే విజిలెన్స్ విచారణలో పలు వాస్తవాలు వెలుగులోకి వచ్చినప్పటికీ, బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని ఆరోపణలు ఉన్నాయి. కావాలనే ఈ అంశాన్ని రోజుకో మలుపు తిప్పుతూ కాలయాపన చేస్తున్నారని అంటున్నారు. అంతేకాకుండా, విచారణ నివేదికలకు విలువ లేకుండా చేస్తున్నారనే విమర్శలు జిల్లాలో వినిపిస్తున్నాయి. కొంతమంది అధికారులు తప్పు చేసిన వారిని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.ఈ వ్యవహారాన్ని లోతుగా పరిశీలిస్తే, నకిలీ సర్టిఫికెట్ల బాగోతం మరింత పెద్ద ఎత్తున బయటపడే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు.డి డబ్ల్యు ఓ కనుసైగలోనే సంక్షేమ శాఖలో నకిలీల రాజ్యం "డి డబ్ల్యు ఓ కనుసైగలోనే సంక్షేమ శాఖలో నకిలీల రాజ్యం" అనే ఆరోపణ చాలా తీవ్రమైనది. ఇది నిజమైతే, అది కేవలం ఒక వ్యక్తి తప్పిదం కాదుమొత్తం వ్యవస్థలో లోపాలు ఉన్నాయని సూచిస్తుంది.ఉన్నతాధికారుల పర్యవేక్షణ సరిగా లేకపోతే, తప్పుడు సర్టిఫికెట్లు లేదా అక్రమ నియామకాలు సులభంగా జరుగుతాయి.ఒక్కరితో మాత్రమే ఇది సాధ్యం కాదు. కొంతమంది అధికారులు లేదా సిబ్బంది సహకారం లేకుండా "నకిలీల రాజ్యం" ఏర్పడదు.విచారణలలో ఆలస్యం లేదా నిర్లక్ష్యంవిజిలెన్స్ లేదా ఇంటర్నల్ ఇన్క్వైరీలో తప్పులు బయటపడ్డా, చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇలాంటి వ్యవహారాలు కొనసాగుతాయి.

**"జిల్లా పరిపాలనలో గందరగోళండ కలెక్టర్‌ను మోసం చేస్తున్నాడా ఉన్నతాధికారి?"**

వివరణాత్మకంగా: జిల్లా పరిపాలనలో కీలక బాధ్యతలు నిర్వహించాల్సిన ఒక ఉన్నతాధికారి, కలెక్టర్‌కే తప్పుదోవ పట్టిస్తున్నారన్న ఆరోపణలు తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. అధికారిక నివేదికలు, సమాచారాన్ని వక్రీకరించి సమర్పించడం ద్వారా వాస్తవాలను దాచిపెట్టే ప్రయత్నం జరుగుతోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో సరైన నిర్ణయాలు తీసుకోవాల్సిన స్థాయిలో ఉన్న కలెక్టర్‌కే అసలు పరిస్థితి తెలియకపోవడం వల్ల ప్రజా ప్రయోజనాలు దెబ్బతింటున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**విజిలెన్స్ రిపోర్టులో వాస్తవాలు వెలుగులోకి వచ్చిన చర్యలు తీసుకోవడంలో విఫలం**



విజిలెన్స్ రిపోర్టులో వాస్తవాలు స్పష్టంగా బయటపడినా, వాటిపై చర్యలు తీసుకోకపోవడం పరిపాలనా వ్యవస్థలో తీవ్రమైన లోపాలను చూపిస్తుంది. ఇది కేవలం నిర్లక్ష్యం మాత్రమే కాదు, బాధ్యతా రాహిత్యానికి కూడా ఉదాహరణగా కనిపిస్తుంది.విజిలెన్స్ అధికారులు నిజాలను వెలికితీసినా, ఆ నివేదికలు ఫైళ్లకే పరిమితం కావడం.ఉన్నతాధికారుల మౌనం చర్యలు తీసుకోవాల్సిన అధికారులు స్పందించకపోవడం లేదా ఆలస్యం చేయడం.అంతర్గత ఒత్తిళ్లురాజకీయ లేదా ఇతర ప్రభావాల వల్ల తప్పు చేసినవారిని కాపాడే ప్రయత్నాలు.ప్రజల నమ్మకం దెబ్బతినడం,ఇలాంటి సంఘటనల వల్ల ప్రభుత్వ వ్యవస్థపై ప్రజల్లో అనుమానాలు పెరగడం.ఇది మరింతగా ప్రభావం చూపే అంశం ఏమిటంటే తప్పు చేసినవారిపై చర్యలు తీసుకోకపోతే, అది ఇతరులకు కూడా తప్పు చేయడానికి ధైర్యం ఇస్తుంది.

**విచారణ రిపోర్టుకు విలువ లేదంటూ జిల్లాలో సెటర్లు**

మహిళా శిశు సంక్షేమ శాఖలో జిల్లాలో జరుగుతున్న విచారణలకు సంబంధించిన నివేదికలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారికంగా సిద్ధమైన విచారణ రిపోర్టులకు సరైన ప్రాధాన్యం ఇవ్వకుండా, అవి కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా తప్పులు జరిగినట్లు స్పష్టంగా వెల్లడైన సందర్భాల్లో కూడా చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో అనుమానాలను పెంచుతోంది.విచారణలు పూర్తయ్యాక కూడా సంబంధిత అధికారులు స్పందించకపోవడం లేదా ఆలస్యం చేయడం వల్ల బాధ్యులపై ఎలాంటి ప్రభావం పడటం లేదు. దీంతో "విచారణలు ఎందుకు?" అనే ప్రశ్న సాధారణ ప్రజలలో వినిపిస్తోంది. కొన్ని వర్గాలు కావాలనే రిపోర్టులను పట్టించుకోకుండా విషయాలను మళ్లించే ప్రయత్నం చేస్తున్నాయని కూడా ఆరోపణలు ఉన్నాయి. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే, విచారణ రిపోర్టులకు తగిన విలువ ఇచ్చి, అందులో పేర్కొన్న అంశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సామాజిక వర్గాలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. లేదంటే పరిపాలనా వ్యవస్థపై విశ్వాసం పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

## అంబేద్కర్ అసమానతలు లేని సమాజాన్ని కోరుకున్నారు: కవిత

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అసమానతలు లేని సమాజాన్ని కోరుకున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఫోరమ్ ఆధ్వర్యంలో కవిత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంబేద్కర్ అంటేనే ధైర్యం అని అన్నారు.పేదల తలరాతను మార్చగలిగే శక్తి భారత రాజ్యాంగానికి ఉందని పేర్కొన్నారు. అసమానతలు లేని సమాజాన్ని కోరుకున్న అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరం ప్రయత్నిద్దామని పిలుపునిచ్చారు. ఈరోజు తెలంగాణ ప్రత్యేక తెలంగాణగా ఏర్పడిందంటే అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే అని పేర్కొన్నారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 3 లేకపోతే, ఆ రాజ్యాంగం మనకు శక్తిని ఇవ్వకపోతే తెలంగాణ ఉద్యమానికి నైతిక పునాది లేకపోయేదని అన్నారు.అంబేద్కర్ ఇచ్చిన ధైర్యంతో మనం ఈ ప్రభుత్వంపై కూడా పోరాడి పేదవారికి న్యాయం చేయాలనుకుంటున్నామని అన్నారు. ఈ భూమి మీద అంబేద్కర్ వ్యతిరకులు ఎవరైనా ఉన్నారా అంటే అది కేవలం రేవంత్ రెడ్డి మాత్రమేనని ఆరోపించారు. ప్రభుత్వానికి ఇప్పటికైనా బుద్ధి రావాలని కవిత అన్నారు.



# అంబేద్కర్ ఆశలు ఆశయాలు నెరవేరేనా?

**మన దునియా,పెద్దపల్లి జిల్లా:ఏప్రిల్ 14**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జయంతులు,వర్ధంతులు, ప్రతి ఏడాది ఘనంగా నిర్వహిస్తూ ఆయన ఎత్తైన విగ్రహాలను నిర్మిస్తున్న పాలకులు, అయన ఆశయాలకు అనుగుణంగా రాజ్యాంగ బద్దంగా పాలన సాగించకుండా ద్వంద్వ విధానాలు అమలు చేస్తు న్నారు. మన పాలకులు ఇది కడు శోచనీయం, మ రో పక్క రాజ్యాంగ మౌలిక విలువలకు విఘాతం కలిగిస్తున్నారు. దేశాన్ని రాష్ట్రాలను వారి సొంత జాగిర్లుగా భావిస్తున్నారు. అంబేద్కర్ ముందు చూపు భావాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న మన నాయకుల తీరు మారాలి.. ప్రశ్నించే స్వేచ్ఛ,ఆర్థిక, సామాజిక,సాంఘిక, రాజకీయ సమానత్వం ఏర్పడితే అంబేద్కర్ ఆశయాలు, ఆశలు, నెరవేరుతాయి.ఇదే మన పాలకులు ఆ మహానీయు డికి ఇచ్చే నిజమైన నివాళులు.. రాజ్యాంగం మంచి చెడుల గురించి నేను మాట్లాడడం లేదు ఎందుకంటే అవి అమలు చేయడానికి మనం ఎన్నుకునే నాయకులను బట్టి ఉంటుంది..ఏప్రిల్ 14న అంబేద్కర్ 135 వ జయంతిని దేశవ్యాప్తంగా ఒక పండగ లాగా జరుపుకుంటారు. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేయడం సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడం పరిపాటే, ప్రభుత్వ యంత్రాంగం కూడా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుం ది, అంబేద్కర్ లక్ష్యాలను, ఆశయాలను, ముందుకు తీసుకుపోదామని ప్రతిజ్ఞలు కూడా చేస్తారు. అంబేద్కర్ కు నిజమైన నివాళి ఇవ్వటం అంటే అయన ఆశయాలను సాధిస్తామని ప్రతిజ్ఞ చేయటం కాదు. ఆయన కలలు కన్నా కుల నిర్మూలన కార్యక్రమాన్ని మన భుజాన వేసుకోవడ మే,ఆయన జీవితాంతం పోరాడింది భారతీయ సమాజంలోని కుల వివక్షతతో,పేదరికంతో అవమానాలతో జీవనాన్ని కొనసాగించిన బడుగు, బలహీన వర్గాల గురించే, భారతీయ సమాజంలో ప్రత్యేకించి హిందూమతం లో ఉన్న అవమానుషమైన అంటరానితనాన్ని నిర్మూ లించాలని జీవితాంతం ఆయన కృషి చేశాడు.

# కవ్వాల్ గ్రామంలో ఘనంగా డా బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు





**ఖానాపూర్ ఆర్సి మన దునియా ఏప్రిల్: 14.**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కవ్వాల్ గ్రామంలో నిర్వహించిన డా. బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సక్రు నాయక్ మరియు ఉప సర్పంచ్ నల్ల తీగల విష్ణు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందలాది సంవత్సరాలు పీడనకు, దోపిడికి గురైన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ అట్టడుగు ప్రజల విముక్తి కోసం అంబేద్కర్ అహర్నిశలు కష్టపడ్డారని కొనియాడారు. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి, ఒక మతానికి చెందిన నాయకుడు కాదని భారత దేశ ప్రజలందరికీ నాయకుడని తెలిపారు. ప్రపంచ దేశాలన్నిటికంటే గొప్పదైన రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించాడని తెలిపారు. యువత అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అన్నదాన దాతలు అంబటి కాంతయ్య, కురుమ చిట్టి, కురుమ శ్రీనివాస్, సంకె నరసయ్య, సంకె మహేష్, కండ్లే సతీష్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అంబేద్కర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో 9 వార్డ్ సభ్యులు గుడ్ల సాయికుమార్ గ్రామ పెద్దలు గుమ్ముల సత్తన్న, మోసిన్, వంగ శ్రీనివాస్, అంజద్ పాషా గ్రామ యువకులు కురుమ సతీష్, కాల్వ మహేష్, కాల్వ ప్రశాంత్, బలిజ వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ గ్రావెల్ తవ్వకాలు.. పట్టించుకోని అధికార యంత్రాంగం..

**కుక్కునూరు ఏప్రిల్ 14 మన దునియా ప్రతినిధి**




మండలంలో గ్రావెల్ దొంగలు రెచ్చిపోతున్నారు. మండల పరిధిలోని కొండపల్లి గ్రామ సమీపంలోని ప్రభుత్వ భూమి కొండ ప్రాంతాన్ని కొందరు అక్రమార్కులు జేసిబి మేషన్లతో తవ్వేస్తూ, గ్రావెల్ అక్రమంగా తరలిస్తున్నప్పటికీ.. పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. అధికారుల అండదండలు తోడవడంతో పట్టపగలే అక్రమంగా పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో గ్రావెల్ తరలిస్తున్నారు. నిర్మాణాలకు, ఖాళీ స్థలాల్లో నింపేందుకు ఉపయోగకరమైన మట్టిని దర్జాగా కొండల్ని పిండిచేసి లక్షల విలువచేసే గ్రావెల్ ను పట్టపగలే అధికారుల కనుసన్నల్లో అక్రమంగా తరలిస్తున్నారు. గ్రావెల్ అక్రమ తరలింపుపై స్థానికులు కుక్కునూరు తాసిల్దార్ కు మంగళవారం ఉదయం 9 గంటల సమయంలో చరవాణి ద్వారా సమాచారం ఇవ్వడం తోపాటుగా, 112 కు ఫోన్ చేసి పిర్యాదు చేయగా ఉదయం సుమారు 10గంటల సమయంలో పోలీస్,రెవిన్యూ సిబ్బందితో కలసి సంఘటన స్థలానికి చేరుకొని గ్రావెల్ తవ్వకాలు నిలుపుదల చేసి జెసిబి మిషన్, ట్రాక్టర్లను బయటకు పంపించేశారు.అక్కడి నుండి అధికారులు వెళ్లిన గంట తర్వాత మరలా గ్రావెల్ తోలకాలు యదేచ్ఛగా కొనసాగిస్తుండడంపై సంబంధిత ఇంత అధికారులు పలుమార్లు ఫోన్ చేసిన స్పందించకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో గ్రావెల్ తవ్వకాలు జరపాలంటే ప్రభుత్వ అనుమతులు పొంది ఉండాలనే నిబంధన ఉన్నప్పటికీ.. ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి లక్షల విలువచేసే గ్రావెల్ లో అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నా రనే ఆరోపణలు వ్యక్తమవుతు న్నాయి.ఈ గ్రావెల్ దందా స్థానిక నాయకుల కను సన్నల్లోనే జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రావెల్ తవ్వకాలు, అక్రమ తరలింపుపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## టీబీఎస్ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి రైతు ప్రదక్షణ క్షేత్రం



**సంగెం( మన దునియా )**



హైబ్రిడ్ మొక్కజొన్న త్రిశూల్ 68 అండ్ రామ్ 2277, వరేంకల శ్రీనివాస్ రావు గ్రామం గాంధీనగర్ సంగెం మండలం వరంగల్ డిస్ట్రిక్ట్ ఈరోజు ఉదయం శ్రీనివాస్ వారి భూమిలో మీటింగ్ పెట్టడం జరిగింది కావున ఈరోజు తీగరాజుపల్లి, తిమ్మాపూర్, కొత్తగూడెం,కుంటపల్లి, నర్సానగర్,సోముల తండా, జాటోత్ తండా గ్రామాల నుండి 150 నుంచి 200 మంది రైతులు రావడం జరిగింది ఈ హైబ్రిడ్ మొక్కజొన్న ఈ కంపెనీ టిఎస్-ఎమ్ పకిడే రాజు అండ్ సేల్స్ ఆఫీసర్ బేంబిరి. వినయ్,కుమార్ డిస్టిబూటర్ తిరుమల అగ్రిమాల్ వరంగల్ కుసుంబ శ్రీనాథ్ సెల్ నెంబర్ 9949209707 వారి ఆధ్వర్యంలో రైతులు మోడం.రాజు, వరికెల. రాములు రంగరాజు.రత్నాకర్ రావు, ఇటికాల. ఆగయ్య, ఇటికాల.రాములు, కుసుంబ.పాపారావు, రైతులు పాల్గొనడం జరిగింది

## డా.బీ.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో పాల్గొన్న స్థానిక, సర్పంచ్ కరుజుగుత్త. గోపాల్

**సంగెం 14( మన దునియా )**



సంగెం మండలం తీగరాజు పల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన డా. బీ.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో స్థానిక సర్పంచ్, శ్రీ కర్జిగుత్త గోపాల్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ రూపకర్త డా. బీ.ఆర్. అంబేద్కర్ అణగారిన వర్గాలకు హక్కులు కల్పించడమే కాకుండా మహిళలకు సమాన అవకాశాలు లభించేలా రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు. యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యను ఆయుధంగా చేసుకుని మంచి మార్గంలో నడవాలని, రాజ్యాంగ పరిరక్షణ కోసం కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సోల గుడి ప్రవీణ్ గారు, వార్డ్ సభ్యులు,ముత్యాల. రాణి ,బుట్టి. కుమారస్వామి,గోదాల. ఈశ్వర్ , ఇటికాల.సమ్మక్క , కరుజుగుత్త.రవీందర్ ,రంగరాజు.అరుణ, ఇజ్జగిరి.రాణి, ముత్యాల. రమణీల, మోడం.సతీష్, గ్రామపంచాయతీ సెక్రటరీ మమత గారు మరియు స్థానిక ప్రజలు,నాయకులు అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు..

# పెట్రోల్ పోసుకొని మహిళా ఆత్మహత్యయత్నం?

**మన దునియా,కరీంనగర్ జిల్లా: ఏప్రిల్ 14**

కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెదిర వైన్ షాపు సమీపంలో మంగళవారం ఓ విషాదకర ఘటన చోటుచేసుకుంది. కరీంనగర్ పట్టణానికి చెందిన కాసిన గొట్టు భారతి,అనే మహిళ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ ఘటన గురించి సమాచారం అందుకున్న వెంటనే రామడుగు ఎస్ఐ రాజు సంఘటనా స్థలానికి చేరుకుని, స్థానికుల సహాయంతో గాయపడిన మహిళను వెంటనే కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడికి చేరుకున్న ఎస్ఐ రాజు,తన విధి నిర్వహణ లో భాగంగా, మానవత్వం చాటుకున్నారు. స్ట్రెచర్‌పై ఉన్న మహిళను స్వయంగా ఆసుపత్రి లోపలికి తీసుకెళ్లడం గమనార్హం. ప్రస్తుతం గాయపడిన మహిళ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధిం చిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తోంది.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## రూ.26.46 కోట్లతో జలధార - జలహారతి పనులు

**జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**

**మన దునియా,పల్నాడు జిల్లా: ఏప్రిల్ 14**



పల్నాడు జిల్లాలో భూగర్భ జల మట్టం పెంచేందుకు రానున్న మూడు నెలల్లో రూ.26.46 కోట్లు వెచ్చించి పనులు చేపట్టనున్నామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. మొత్తం 274 నీటి సంఘాల ద్వారా 357 పనులు చేపట్టనున్నామన్నారు.మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జలధార – జల హారతి కార్యక్రమం కింద సాగు నీటి సంఘాల ద్వారా చేపట్టనున్న పనులకు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని భూగర్భ జల మట్టం 3 మీటర్ల నుంచి 6 మీటర్ల మేరకు పెరిగే అవకాశం ఉందన్నారు. మొత్తం 227 చెరువులలో పూడిక తీత పనులు, కాల్వల పునరుద్ధరణ పనులు చేపట్టి సాగునీటి & తాగునీటి సరఫరా, భూగర్భ జల మట్టం మెరుగుపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి, జిల్లా భూగర్భజల శాఖ అధికారి రామ్ బాలాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు....

## త్రిష ఇంటికి బాంబు బెదిరింపులు.. చెన్నైలో హై అలర్ట్

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 14**



హైదరాబాద్ ప్రముఖ తమిళ సినీనటి త్రిష ఇంటికి బాంబు బెదిరింపులు వచ్చాయనే సమాచారం కలకలం రేపుతోంది. చెన్నై తేనాంపేటలోని నటి త్రిష నివాసం, అలాగే బంగ్లాదేశ్ రాయబార కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని బాంబులు ఉన్నట్లు సోమవారం ఉదయం పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఈ-మెయిల్ ద్వారా హెచ్చరికలు అందినట్లు తెలిసింది.సమాచారం అందుకున్న వెంటనే అప్రమత్తమైన పోలీసులు, బాంబు స్క్వాడ్ మరియు ఫైర్ సిబ్బందితో కలిసి త్రిష నివాసం వద్ద క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా పేర్కొన్న ఇతర ప్రదేశాల్లో కూడా భద్రతా చర్యలు చేపట్టారు. అయితే ఎలాంటి పేలుడు పదార్థాలు లేదా అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు వెల్లడించారు.ఈ మెయిల్ పంపిన వ్యక్తిని గుర్తించేందుకు సైబర్ క్రైమ్ విభాగం దర్యాప్తు ప్రారంభించింది. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## అంబేద్కర్ ఆశయాలు ఆదర్శనీయం.బిమగ్గిడి తిరుపతి

**ఖానాపూర్ ఆర్సి మన దునియా (ప్రతినిధి శరత్) ఏప్రిల్:14.**



మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి –టీ జీ డబ్ల్యూ డబ్ల్యూ సి మండల ప్రెసిడెంట్ మగ్గిడి తిరుపతి, మండల జనరల్ సెక్రటరీ దుమ్మల ఎల్లయ్య (రెడ్డి) పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం ఎప్పటికీ మరువలేనివని అన్నారు. ప్రపంచ దేశాలు అన్నిటికంటే గొప్పదైన రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించాడని, ఆ రాజ్యాంగం ద్వారా కార్మికులు మహిళలకు అట్టడుగు వర్గాల ప్రజలకు అనేక హక్కులను అందించాడని తెలియజేశారు. ఈ దేశ ప్రజల బాగుకోసం తన కుటుంబంతోపాటు సర్వసాన్ని ధారపోసిన గొప్ప మహానీయుడు అంబేద్కర్ అని అన్నారు.సమాజంలోని ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆచరించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కొండుకూరి ప్రశాంత్ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి బిఆర్ అంబేద్కర్ జయంతి

**మన దునియా,కరీంనగర్ జిల్లా: ఏప్రిల్ 14**




ప్రపంచ మేధావి బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన ప్రముఖ సామాజికవేత ఎం శ్రీనివాస్ కుమార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణ కమిటీ చైర్మన్గా ఉండు స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగంలో పెద్దపీట వేయడం జరిగిందని తెలిపారు హక్కుల కొరకు కుల మత ప్రాంత వైకల్యము లింగ బేధము ఎలాంటి తారతమ్యం లేకుండా అందరికీ సమాన హక్కుల ద్వారా సమ సమాజ నిర్మాణానికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. దేశ విదేశాల్లో విద్యానభ్యసించి మా యాప్ ప్రాంతం ప్రజల జీవన విధానము మౌలిక సద్దిపాయాలను అధ్యయనం చేయడం జరిగిందని తద్వారా రాజ్యాంగంలో పొందుపరిచారని తెలిపారు అనేక దేశాల మౌనిక సదుపాయాలు పాదాల విధానాలను అధ్యయనం చేసి అత్యుత్తమ విధానాలను మన రాజ్యాంగంలో పొందుపరిచారని తెలిపారు. పాఠశాలలో తరగతి గదిలోకి అనుమతి లేకుండా విద్యను అభ్యసించి కుల వివక్షన ఎదుర్కొన్నారని తెలిపారు భవిష్యత్ తరాలకు ఎలాంటి వివక్ష లేకుండా అసమానతలు లేకుండా సమస్త అభివృద్ధికి విశేషంగా కృషి చేసినారని కొనియాడారు. స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొని స్వతంత్ర అనంతరం న్యాయశాఖ మంత్రిగా దేశానికి సేవలు అందించారు. ఆయన అడుగుజాడలో నేటి యువత నడవాలని ప్రముఖ సామాజికవేత్త ఎం శ్రీనివాస్ కుమార్ పిలుపునిచ్చారు.

# అసమానతలపై అక్షర యుద్ధం చేసిన మహాయోధుడు అంబేద్కర్

**బిఅంబేద్కర్ ఆశయాల సాధనే మనందరి లక్ష్యం కావాలి..**
**టిడబ్ల్యూజేయు రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ నాయక్..**
**అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ట్రైబల్ జర్నలిస్టులు...**

**మన దునియా,హనుమకొండ,ఏప్రిల్ 14:**



భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. మంగళవారము హనుమకొండ అంబేద్కర్ సర్కిల్ లో అంబేద్కర్ విగ్రహానికి... పూలమాలవేసి ట్రైబల్ జర్నలిస్టులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ నాయక్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక అసమానతలపై, అంటరానితనంపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు డాక్టర్ అంబేద్కర్. ఆయన చూపిన బాటలో నడవడం ద్వారానే సమసమాజ స్థాపన సాధ్యమవుతుందన్నారు. స్వాతంత్ర్య భారత దేశానికి ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని అందించి, పౌరులందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, న్యాయం కల్పించిన దార్శనికుడు అంబేద్కర్. విద్య, సంఘటితం, ఉద్యమించు అనే మహామంత్రాన్ని అందించి బడుగు, బలహీన వర్గాల్లో చైతన్యం నింపారన్నారు. న్యాయశాస్త్ర కోవిదుడు, ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, సంఘ సంస్కర్తగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా వెలుగొందిన అంబేద్కర్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన కలలు కన్న సమతా భారతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని, ఈ జయంతి సందర్భంగా యువత అంబేద్కర్ జీవితాన్ని, రచనలను చదివి, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు . కుల, మత, లింగ వివక్ష లేని సమాజ నిర్మాణమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పునరుద్ఘ టించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శులు లావుడియా రాజు నాయక్, బానోతు రామన్న నాయక్, సిపిఎం జిల్లా నాయకులు వీరన్న నాయక్, ఎల్ హెచ్ పి ఎల్ ఎచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర వెంకట్ నాయక్, రమేష్ నాయక్, రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు

## బడుగు బలహీన వర్గాల గుండెల్లో నిలిచిన ఆత్మవిశ్వాసపు దీపం డా,బి. ఆర్. అంబెడ్కర్ 135వ జయంతి వేడుకలు

**అందరివాడు అంబేద్కర్ మానవతవాది అంబేద్కర్**
**మన మంగపేట: 14 మన దునియా న్యూస్**



ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట గ్రామంలో ఈ రోజు అంబెడ్కర్ యువజన సంఘం రిజిస్టేషన్ 1033/77 రాష్ట్ర సిహెచ్ అవిలయ్య, నాగరాజు అధ్యక్షు కార్యదర్శి ల ఆదేశాల మేరకు గ్రామ కమిటీ అధ్యక్షులు తంబ్బి ఆధ్వర్యంలో 135వ అంబెడ్కర్ జయంతి ఘనంగా జరుకోవడం జరిగింది అనంతరం రాష్ట్ర జిల్లా మండల కమిటీ నాయకులు హాజరైనారు అంతరాలు లేని భారతీయ సమాజం కోసం పరితపించి భారత రాజ్యాంగ రూపకల్పన చేసిన బహుముఖ ప్రజ్ఞశాలి భారతరత్న డా, బాబా సాహెబ్ అంబెడ్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నాము. అంబెడ్కర్ జయంతి సందర్భంగా మన భద్రాద్రి క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యధితిగా అంబెడ్కర్ సంఘం రాష్ట్ర నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దిగొండ కాంతారావు జిల్లా నాయకులు కర్రీ శ్యాంబాబు హాజరై మాట్లాడుతు కులం ముళ్లకంచెలను తన మేధస్సుతో తెంచిన సాహసి అంబేద్కర్ మంచినీటి చెరువులో మనుషుల హక్కుల కోసం చరిత్ర పుటల్లో మహద్ సత్యాగ్రహమై గర్జించిన సింహం బడుగు బలహీన వర్గాల గుండెల్లో ఆత్మవిశ్వాసపు దీపం నిమ్న జాతుల బతుకుల్లో నిలిచిన వెన్నెల రూపం వేల ఏళ్ల అన్యాయానికి ముగింపు పలుకుతూ సమత, మమత, సౌభ్రాతృత్వాలే పునాదులుగా ప్రజాస్వామ్య భారతానికి దిక్సూచిని అందించిన జ్ఞాన సూర్యుడు అతడు రాసిన రాజ్యాంగం కేవలం చట్టాల పుస్తకం కాదు అది అణగారిన వర్గాల విముక్తి పత్రం మహిళల సంకెళ్లను తెంచిన హిందూ కోడ్ బిల్లు అస్త్రం చదవండి సమీకరించండి.పోరాడండి అన్న ఆయన పిలుపు ఒక మంత్రమై ప్రతిధ్వనిస్తోంది అతడు పట్టిన కలం కోట్లాది మంది తలరాతలను మార్చింది మనుషులంతా ఒక్కటేనని చాటిన మానవతావాది బౌద్ధం వెలుగులో శాంతిని వెతికిన కరుణామూర్తి జాతి గొలుసులతో బంధించిన సమాజానికి జ్ఞానమే ఆయుధమని నేర్పిన మహోన్నతుడు నీవు అంధకారంలో చిక్కుకున్న జనజీవితాలకు విద్యా దీపం వెలిగించిన దివ్యజ్యోతి నీవు చిన్నతనంలో చవిచూసిన అవమానాల్ని చైతన్యంగా మార్చి చరిత్రగా రాసిన శిల్పి నీవు నీ కలం కేవలం అక్షరాలు రాయలేదు అది సమానత్వపు సంధ్యారాగం వినిపించింది భారత రాజ్యాంగ రూపకర్తగా ప్రతి పౌరుని హక్కుల పునాది వేసిన ప్రణేత నీవు అన్యాయపు అంధకారాన్ని తొలగించేందుకు న్యాయసూర్యుడై ఉదయించినావు బడుగు బలహీన వర్గాల గుండెల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపిన మహోన్నతుడు విద్య పొందు, పోరాడు, సంఘటితమవు అని జీవితానికి దారి చూపిన మార్గదర్శి నీవు అంబెడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు గుగ్గిళ్ల సురేష్, ప్రధానకార్యదర్శి జానపట్ల జయరాజు,గాదె శ్రీనివాస చారి, మంచాల నాగేంద్రబాబు, కర్రీ శ్రీను, జైభీమ్ రామ్మోహన్, నిమ్మగడ్డ ప్రవీణ్, పూసల నర్సింహారావు,స్నేహ కుమార్, చెన్నూరి సాంబయ్య గూడపు ప్రశాంత్, కర్రీ వెంకటేష్, కర్రీ అఖిల్, అంబెడ్కర్ అభ్యుదయవాదులు తదితరులు పాలుగోన్నారు

## రుద్రం కోట గ్రామపంచాయతీ కార్యాలయం లో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేత్కర్ 135వ జయంతి వేడుకలు

**వెలేరుపాడు : 14, ఏప్రిల్ మన దునియా ప్రతినిధి**

వెలేరుపాడు మండలం ఉన్న రుద్రం కోట పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు రుద్రం కోట గ్రామపంచాయతీ ప్రత్యేక అధిఖా రి జి. జగదీష్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135,,వ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సచివాలయం సెక్రటరి కె. వెంకటేశ్వరావు సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు మండల ఎం ఆర్ పి అధ్యక్షులు తుంగా. శ్రీనివాసు, అంబేద్కర్ యూత్ సభ్యులు, అభిమానులు కూటమి నాయకులు పాల్గున్నారు. ఈ సందర్భంగా సెక్రటరీ కె. వెం కటేశ్వరావు ముందుగా అంబేత్కర్ చిత్ర పటానికి పూలమాలలు సమర్పించి మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ భారత దేశానికి అందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పదిగా నిలిచిందని తెలిపారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి అపారమని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలనిపిలుపునిచ్చారు.అదేవిదంగా కూటమి నాయకులు మండల బీజేపీ పార్టీ ప్రధాన కార్య దర్శి సారె. బాబ్జి మాట్లాడుతూ విద్య, సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలు ప్రతి ఒక్కరిజీవితంలోప్రతిఫలించాలన్నారు. యువత అంబేత్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి ముందుండాలని సూచించారు.అలాగే ప్రభుత్వం పేదల సంక్షేమం, విద్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై కట్టుబడి పేర్కొన్నారు. అలాగే మండల ఎం ఆర్ పి నాయకులు తుంగా. శ్రీనివాసు మాట్లాడుతూ డాక్టర్ బీ ఆర్. అంబేత్కర్ రాసిన రాజ్యాంగం ను బట్టి నేడు మనం అందరం నడుచుకుంటున్నాము అని అయన రాసిన రాజ్యాంగము వలన అందరకి న్యాయం జరుగుతుంది అని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది ఎం. జయరాజు, ఈ. అనిత కుమారి వెల్ఫేర్ అసిస్టెంట్, కె. రాంబాబు వెటర్నరీ అసిస్టెంట్, కె. భవాని ఇంజనీరింగ్ అసిస్టెంట్,నలజర్ల. రాజేష్, జొన్నల. సత్యనారాయణ, గుండారపు. శివకృష్ణ, మెండం. రాజేష్, పూజారి. సీతారామరాజు, కొక్కెరపాటి. అర్నాజ్,కొక్కెరపాటి. యువరాజు, కొవ్వాల. రవి, గ్రామస్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# చంద్రుపట్ల గ్రామపంచాయతీలో ఘనంగా బాబా సాహెబ్ 135 వ జయంతి వేడుకలు










**మన దునియా, వాజేడు ఏప్రిల్ 14**

రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను వాజేడు మండలం చంద్రుపట్ల గ్రామపంచాయతీలో మంగళవారం సర్పంచ్ అనుముల సంధ్యారాణి ఉప సర్పంచ్ జేయిని ప్రసన్న వార్డు మెంబర్స్ ఇర్ప సమ్మక్క తోంగల ఉషారాణి ఇర్ప సత్యనారాయణ ఇండ్ల సమ్మయ్య భగతు ప్రభాకర్ గోగు భవాని చెన్నూరి భూషణం వీరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు పూలమాలలు వేసి నినాదాలతో మారుమ్రోగించారు భారత దేశంలో కార్మిక చట్టాలను అమలు మహిళల కు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు విధానాలు అనీ గుర్తు చేశారు ముఖ్యంగా మ హిళలు ఈ రోజుల్లో సమాన రాజకియ హక్కులు కలిగివున్నది ఆయన ప్రవేశపెట్టిన హిందూ కోడ్ బిల్ అన్నారు ఆ మహనీయుని ఆలోచన విధానాలను అందిపుచ్చుకొని భారతదేశంలో గల బీసీ ఎస్సీ, ఎస్టీలు రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కేటీఆర్.. నీ చెల్లి అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పు.. మహేశ్ గౌడ్ సవాల్

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 14**

బీఆర్ఎస్, మాజీ మంత్రి కేటీఆర్‌పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు. కేసీఆర్.. అప్పులు చేసి ఫాంహౌస్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు మీ చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో మీ దోపిడీ ఎంతో.. మీ చెల్లెలు కవిత చెబుతోందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు.
!

కాంగ్రెస్‌ది ప్రధాన పాత్ర..

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం కార్యక్రమం ఈరోజు(మంగళవారం) జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా.. కాంగ్రెస్‌కి ఎప్పుడూ అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న పీవీ నరసింహ రావు దేశ ప్రధాని అయ్యారని ప్రస్తావించారు. ఇది ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు.



గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలి..

గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలని మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో నేడు తెలంగాణలో అధికారంలోకి వచ్చామని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా వారికి నచ్చినట్లుగా మార్చేందుకు మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే.. కాంగ్రెస్ అడ్డుకుందని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహూల్ గాంధీ పోరాట ఫలితంగా కులగణన చేశారని ప్రస్తావించారు. కాంగ్రెస్‌లో సామాన్య కార్యకర్తలు కీలక పదవులు పొందారని అన్నారు. భట్టివిక్రమార్క చేసిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయిందని ఉద్ఘాటించారు. ఖమ్మం గడ్డపై నిలబడి చెబుతున్నా.. వచ్చే ఎన్నిక కాదని.. ఆ తర్వాత వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. చేతనైతే తమ విజయాన్ని అడ్డుకోవాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తాము నెరవేరుస్తున్నామని తెలిపారు. ఖమ్మం నుంచే కాంగ్రెస్ విజయం ప్రారంభమైందని చెప్పుకొచ్చారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు..

# ఫోర్ట్ రోడ్డులో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు.

**మన దునియా,వరంగల్ తూర్పు, ఖిలావరంగల్:ఏప్రిల్ 14**





వరంగల్ తూర్పు, ఖిలావరంగల్ ఫోర్ట్ రోడ్ లోని పెట్రోల్ పంప్ సమీపంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిల్స్ కాలనీ సిఐ బొల్లం రమేష్, ఎస్సై మహేష్. 38వ డివిజన్ కార్పొరేటర్ ఉమా దామోదర్ యాదవ్.పీసీసీ. రాష్ట్ర నాయకులు కొత్తపల్లి శ్రీనివాస్. (న్యాయవాది) హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమానికి అధ్యక్షత గుడికందుల క్రాంతి వహించగా, ప్రధాన కార్యదర్శిగా వడ్డేపల్లి భరత్, మైదా అశోక్ పాల్గొన్నారు. కోశాధికారిగా గొర్రె చేరాలు. ఉపాధ్యక్షుడు. గుడికందుల ప్రగాత్. కాంపల్లి రాజు . సేవలందించారు. అలాగే గౌరవ సలహాదారులు నాగవెల్లి రాజన్ బాబు, ముఖ్య సలహాదారుడు. గుడి కందుల ధనరాజ్. ఆకులపల్లి యాకూబ్, రాయపురం సాంబయ్య, అచ్చ వినోద్ కుమార్, తొట వీరభద్రం . పోణం కుమార్ ఆర్గనైజర్ మైదా అరుణ్. గొర్రె ప్రవీణ్ నలిగంటి శివ. కంచర్ల విజయ్. గాటు శివాజీ. కొత్త పెల్లి శ్రీనివాస్.తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ పేలుడు..10 మంది మృతి




**మన దునియా,ఛత్తీస్‌గఢ్:ఏప్రిల్ 14**

ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సక్తి జిల్లాలోని వేదాంత పవర్ ప్లాంట్లో బాయిలర్ పేలడంతో 10 మంది కార్మికులు మృతి చెందగా, సుమారు 40 మంది గాయపడ్డారు.ఈ ఘటన అకస్మాత్తుగా బాయిలర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. సంఘటన సమయంలో అక్కడ పనిచేస్తున్న కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై అధికారులు విచారణ ప్రారంభించారు. ప్రమాదానికి గల అసలు కారణాలు ఏమిటి అనే దానిపై పరిశీలన కొనసాగుతోంది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం మరోసారి పారిశ్రామిక భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. భారీ పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు..

# ఈ పండ్లను పొరపాటున కూడా ఫ్రిడ్జ్‌లో పెట్టకండి..

రోజువారీ ఆహారంలో పండ్లకు ప్రత్యేక స్థానం ఉంటుంది. ఇవి శరీరానికి శక్తిని అందించడమే కాక.. ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుంటే రోజూ తీసుకోవాల్సినవే. అయితే కొందరు ఎక్కువ రోజులు నిల్వ ఉంచేందుకు ఫ్రిడ్జ్ సహాయాన్ని తీసుకుంటారు. కానీ కొన్ని రకాల పండ్లను ఫ్రిడ్జ్ లో నిల్వ ఉంచడం వల్ల పోషకాలు తగ్గిపోతాయి. అంతేకాదు వాటి సహజమైన రుచి, నాణ్యత కూడా తగ్గిపోతుంది. వేసవిలో ఎక్కువగా కనిపించే పుచ్చకాయను చాలా మంది ఫ్రిడ్జ్ లో నిల్వ చేస్తారు. కానీ దీని తేమ, పోషక విలువలు గది ఉష్ణోగ్రతలోనే బాగుంటాయి. ఫ్రిడ్జ్ లో ఉంచినప్పుడు ఇందులో ఉండే లైకోపిన్, బీటా కెరోటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పని చేయలేకపోతాయి. అందువల్ల పుచ్చకాయను ఫ్రిడ్జ్ లో కాకుండా గది ఉష్ణోగ్రతలో నిల్వ చేయాలి.మార్కెట్‌లో లభించే మామిడిపండ్లలో చాలా భాగం ఇథలీన్ వాయువుతో మగ్గించబడుతుంటాయి. అలాంటి పండ్లు ఫ్రిడ్జ్ లో ఉంచితే అవి త్వరగా నల్లబడిపోతాయి. మామిడి ఇంకా మగ్గని దశలో ఉంటే గది ఉష్ణోగ్రతే మంచి పరిష్కారం. పండిన తరువాత కొంతసేపు నిల్వ ఉంచాలంటే ఫ్రిడ్జ్ లో పెట్టవచ్చు కానీ ఎక్కువసేపు ఉంచకపోవడం ఉత్తమం.అరటిపండ్లను చల్ల ప్రదేశాల్లో ఉంచినప్పుడు అవి త్వరగా రంగు మారి నలుపు అవుతాయి. ఫలితంగా అందవిహీనంగా మారిపోతాయి. పైగా రుచి కూడా తగ్గిపోతుంది. కాస్త మగ్గిన తర్వాత ఫ్రిడ్జ్‌లో ఉంచితే కొంతకాలం నిల్వ ఉంటుంది. కానీ రుచి మెత్తబడకుండా ఉండాలంటే గది ఉష్ణోగ్రతే మేలు చేస్తుంది.చల్లదనంలో ఉంచిన ద్రాక్ష పండ్లు తేమ కోల్పోయి త్వరగా వాడిపోతాయి. ఫలితంగా రుచి తగ్గిపోతుంది. సహజంగా మగ్గే అవకాశం ఉండే స్థలంలో ఉంచడం ఉత్తమం. పైనాపిల్ పండిన తర్వాత గది ఉష్ణోగ్రతలోనే ఉంచడం మంచిది. చల్లదనంలో ఉంచినప్పుడు దీనిలోని తేమ పోయి రుచి తగ్గిపోతుంది. అయితే పూర్తిగా మగ్గిన పైనాపిల్ ముక్కలను ఫ్రిడ్జ్‌లో తక్కువ సమయం ఉంచితే హానికరం కాదు. బాదం, జీడిపప్పు, కిస్మిస్ లాంటి డ్రైఫ్రూట్స్‌ను ఫ్రిడ్జ్‌లో ఉంచినప్పుడు అవి తేమతో తడిసిపోతాయి. ప్రతి పండుకు తగిన ఉష్ణోగ్రత అవసరం ఉంటుంది. కొన్ని రకాల పండ్లను ఫ్రిడ్జ్ లో పెట్టడం వల్ల వాటి పోషకాలు తగ్గిపోతాయి. కాబట్టి పండ్లు ఫ్రెష్‌గా, ఆరోగ్యకరంగా ఉండాలంటే వాటి లక్షణాలను బట్టి నిల్వ చేసే తీరు మార్చుకోవాలి.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# ఏఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో మహిళా మావోయిస్టు రూపిరెడ్డి మృతి..!!

**సిద్దిపేటకు చెందిన ఈమెపై రూ.5 లక్షల రివార్డు**

**రాష్ట్రం నుంచి అజ్ఞాతంలో ఉన్న ఐదుగురిలో రూపిరెడ్డి ఒకరు**

**మన దునియా,చర్ల/దుబ్బాక/మిరుదొడ్డి:ఏప్రిల్ 14:**



ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లా అడవుల్లో సోమవారం ఉదయం జరిగిన ఎదురుకాల్పుల్లో మహిళా మావోయిస్టు రూపిరెడ్డి మృతి చెందింది.మచ్‌పల్లి అడవుల్లో మావోయిస్టులున్నారనే సమాచారంలో కేంద్ర బలగాలు కూబింగ్ నిర్వహిస్తుండగా ఎన్‌కౌంటర్ జరిగిన ట్లు పోలీసులు తెలిపారు. మరణించిన మావోయిస్టు రూపిరెడ్డిని అలియాస్ రంగబోయిన భాగ్యగా గుర్తించామని, మచ్‌పల్లి ఏరియా కమిటీ మెంబర్‌గా పని చేస్తోందన్నారు. తెలంగాణలోని సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండ లం, ధర్మారం గ్రామానికి చెందిన రూపిరెడ్డి 2 దశాబ్దాలుగా మావోయిస్టు పార్టీలో పని చేస్తోందని, ఆమెపై ప్రభుత్వం గతంలో రూ. 5 లక్షల రివార్డు ప్రకటించిందని కాంకేర్ పోలీసులు వెల్లడించారు. రూపిరెడ్డి భర్త దండకారణ్య స్పెషల్‌జోన్ కమిటీ సభ్యుడైన విజయ్ రెడ్డి గతేడాది మాన్‌పూర్ జిల్లా అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. భర్త మరణం తర్వాత రూపిరెడ్డి భద్రతా దళాలపై ప్రతీకారం తీర్చుకోవాలనే లక్ష్యంతో క్రియాశీలకంగా వ్యవహరిస్తోందనే ప్రచారం జరిగింది. చివరకు 8నెలల వ్యవధిలో భర్త మరణించిన ప్రాంతానికి సమీపంలోనే ఆమె కూడా ప్రాణాలు కోల్పోయింది. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు వెంటనే లొంగిపోవాలని బస్తర్ ఐజీ సుందర్ రాజ్ సూచించారు. గతంలో డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించిన అజ్ఞాతంలో ఉన్న ఐదుగురు తెలంగాణ మావోయిస్టుల జాబితాలో, రూపిరెడ్డి ఒకరు కావడం గమనార్హం.

తలవంచని భాగ్య

అజ్ఞాతంలో ఉన్న ముఖ్యనేతల జాబితాలో ఒకరిగా ఉన్న భాగ్య, చివరి వరకు అడవిని వీడలేదు. ఆమె ప్రస్థానం బాల్యం నుంచే అలుపెరగని పోరాటంతో ముడిపడి ఉంది. ధర్మారం గ్రామానికి చెందిన ఎల్లవ్వ, నరసయ్య దంపతుల పెద్ద కుమార్తె అయిన భాగ్య, చిన్నతనంలోనే పోలియో బారిన పడి అశక్తురాలైనా.. సామాజిక అసమానతలు ఆమెను మౌనంగా ఉండనివ్వలేదు. అన్యాయాలపై గొంతెత్తాలనే సంకల్పంతో 2002లో మావోయిస్టు ఉద్యమంలో చేరింది. చత్తీసగఢ్‌లోని నార్త్ బస్తర్ డివిజన్‌లో రూపి పేరుతో పార్థాపూర్ ఏరియా కమాండర్ స్థాయికి ఎదిగింది. అడవుల్లో మావోయిస్టు లు ఏర్పాటు చేసిన పాఠశాలను నిర్వహిస్తూ విద్యార్థులకు విప్లవ పాఠాలు బోధించింది. తండ్రి మరణించినప్పుడు కడసారి చూపుకు రాలేదు. ఆమెను లొంగిపోవాలని పోలీసులు అనేక సార్లు హెచ్చరించారు. తల్లి ఎల్లవ్వ సైతం 'బిడ్డా.. కనీసం నా చితికి నిప్పు పెట్టడానికైనా తిరిగి రా' అంటూ కన్నీరుమున్నీరైనా స్పందన కనిపించలేదు. గత నెలలో జరిగిన 2వేర్వేరు దాడుల నుంచి తప్పించుకుంది. కాం కేర్ ఆస్పత్రిలో పోస్టుమార్టం పూర్తయినట్లు కుటుంబసభ్యులకు పోలీసులు సమాచారమం దించారు. మంగళవారం సాయంత్రం మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురానుండగా, బుధవారం అంత్యక్రియలు జరగనున్నాయి.

# భీంపల్లి,గ్రామంలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

**పూలమాలలతో నివాళి,కేక్ కట్ చేసి సంబరాలు**

**మన దునియా ప్రతినిధి కమలాపూర్**



కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ, బస్టాండ్ కూడలిలో అంబేద్కర్, చిత్రపటానికి,పూలమాలలు వేసి ఘన నివాళి, అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జయంతి సంబరాలు, పండగ వాతావరణంలో జరిగిన వేడుకలు,పెద్ద సంఖ్యలో గ్రామస్తుల పాల్గొనడం,భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామంలోని బస్టాండ్ కూడలిలో, అంబేద్కర్ చిత్ర పట,విగ్రహానికి దీ= అంబేద్కర్ సంఘం సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన ప్రముఖులు డా. అంబేద్కర్ ఒక్క దళిత సమాజానికే కాదు, యావత్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు. తన జీవితాన్ని పేద ప్రజల అభ్యున్నతికి అంకితం చేసిన మహనీయుడు అని పేర్కొన్నారు.అంబేద్కర్ న్యాయం, సమానత్వం కోసం నిరంతరం పోరాడిన గొప్ప నాయకుడు అని తెలిపారు. రాజ్యాంగం పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఉండాలని ఆయన ఆశయమని గుర్తు చేశారు. అలాగే కాలానుగుణంగా రాజ్యాంగ సవరణలు అవసరమని అంబేద్కర్ పేర్కొన్న విషయాన్ని కూడా నాయకులు వివరించారు.ఈ కార్యక్రమంలో దీ= అంబేద్కర్ సంఘం సభ్యులు, గ్రామ పాలకవర్గం, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకలతో భీంపల్లి గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.



# ఇరాన్‌కు అమెరికా భారీ షాక్.. హర్మూజ్ జలసంధిలో దిగ్బంధనంతో రోజుకు రూ.4,081 కోట్ల నష్టం?

**మన దునియా ఇంటర్నేషనల్ డెస్క్:ఏప్రిల్ 14**



అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రస్థాయికి చేరాయి. ఇరాన్‌ను ఆర్థికంగా దెబ్బతీసే లక్ష్యంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. హర్మూజ్ జలసంధి వద్ద ఉన్న ఇరాన్ ఓడరేవులను అమెరికా దిగ్బంధించింది. ఈ చర్యతో ఇరాన్ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడనుందని, రోజుకు 435 మిలియన్ డాలర్లు (సుమారు రూ.4,081 కోట్లు) నష్టం వాటిల్లవచ్చని 'వాల్ స్ట్రీట్ జర్నల్' కథనం అంచనా వేసింది.కాల్పుల విరమణ చర్చలు విఫలమైన నేపథ్యంలో ఇరాన్‌పై ఒత్తిడి పెంచేందుకు ట్రంప్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. సోమవారం నుంచే ఈ దిగ్బంధనం అమల్లోకి వచ్చిందని ఆయన ప్రకటించారు. ఇరాన్ ప్రధాన ఆదాయ వనరైన చమురు, పెట్రోకెమికల్స్, ఎరువులు, ఆహార పదార్థాల ఎగుమతులను అడ్డుకోవడం ద్వారా ఆ దేశ ఆర్థిక మూలాలను దెబ్బతీయడమే ఈ చర్య వెనుక ఉన్న ప్రధాన వ్యూహం. అమెరికా ట్రెజరీ విభాగం మాజీ అధికారి మియాద్ మలేకి అంచనాల ప్రకారం.. ఈ నష్టంలో కేవలం ముడిచమురు, పెట్రోకెమికల్స్ ఎగుమతుల ద్వారానే రోజుకు 276 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లనుంది.అయితే, ఈ నష్టం అంచనాలు పలు అంశాలపై ఆధారపడి ఉంటాయని విశ్లేషకులు చెబుతున్నారు. అమెరికా దిగ్బంధనం ఎంత పటిష్ఠంగా ఉంటుంది, హర్మూజ్ జలసంధికి వెలుపల ఉన్న జాస్క్ టెర్మినల్ ద్వారా ఇరాన్ ఎంతమేర చమురును మళ్లించగలదు అనే దానిపై నష్టం తీవ్రత ఆధారపడి ఉంటుంది. కాగా, ఇప్పటికే సముద్ర మార్గంలో ఉన్న 154 మిలియన్ బ్యారెళ్ల ఇరాన్ చమురు నిల్వలు తక్షణ నష్టాన్ని కొంతవరకు తగ్గించగలవని కెప్లర్ సంస్థ పేర్కొంది.

**అమలు అమెరికాకు సవాలేనా?**

ఈ దిగ్బంధనాన్ని అమలు చేయడం అమెరికాకు పెద్ద సవాలుగా మారనుంది. హర్మూజ్ జలసంధి ప్రపంచంలోనే అత్యంత రద్దీ అయిన నౌకా మార్గాల్లో ఒకటి. ప్రపంచ వాణిజ్యంలో దాదాపు 20% చమురు ఇటునుంచే రవాణా అవుతుంది. ఇంత భారీ నౌకా రద్దీని నియంత్రించడం కష్టం. మధ్యప్రాచ్యంలో అమెరికాకు చెందిన 16 యుద్ధనౌకలు ఉన్నప్పటికీ, ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్‌లో ఒక్కటి కూడా లేదని అసోసియేటెడ్ ప్రెస్ నివేదిక తెలిపింది. ఈ నేపథ్యంలో దిగ్బంధనాన్ని అమలు చేయడం కష్టసాధ్యమని రక్షణ రంగ నిపుణుడు సిద్ధార్థ్ కౌశల్ అభిప్రాయపడ్డారు. మరోవైపు ఇరాన్ నుంచి అధికంగా చమురు దిగుమతి చేసుకునే చైనాకు ఇబ్బందులు సృష్టించడం ద్వారా, ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చేందుకు తమతో చేతులు కలపాలని బీజింగ్‌ను ప్రేరేపించడం కూడా అమెరికా వ్యూహంలో భాగంగా కనిపిస్తోంది. మొత్తంగా అమెరికా దిగ్బంధనాన్ని ప్రకటించినప్పటికీ, దాని ఆచరణ, విజయం మాత్రం అనేక సవాళ్లతో కూడి ఉందని స్పష్టమవుతోంది.

# నేరాల నియంత్రణపై వరంగల్ పోలీసుల ఫోకస్ రౌడీషీటర్లకు కఠిన హెచ్చరికలు





**రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహణ**

**నేరాల బాట విడిచి సన్మార్గంలో నడవాలని సూచన**

**కదలికలపై పోలీసులు డేగకన్ను**

**మళ్లీ నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

**మన దునియా,వరంగల్ జిల్లా: ఏప్రిల్ 14**

వరంగల్ నగరంలో నేరాల నియంత్రణపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో ఏఎస్పీ శుభం నగరాలే మార్గదర్శకత్వంలో, మిల్స్ కాలనీ ఎస్హెచ్ఓ రమేష్ ఆధ్వర్యంలో రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు రౌడీషీటర్లకు స్పష్టమైన సందేశం ఇచ్చారు. నేరాల బాట విడిచి సన్మార్గంలో నడవాలని, లేకపోతే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఏఎస్పీ గట్టిగా హెచ్చరించారు.ఇకపై వారి కదలికలపై పోలీసులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తారని, మళ్లీ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎలాంటి ఉపేక్ష ఉండదని ఎస్హెచ్ఓ రమేష్ తెలిపారు.నేర చరిత్ర కారణంగా తమ కుటుంబాల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, పద్ధతి మార్చుకుని ప్రశాంత జీవనం గడపాలని పోలీసులు హితబోధ చేశారు. చట్టాన్ని గౌరవిస్తూ సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడపాలని సూచించారు. నేర రహిత సమాజం లక్ష్యంగా వరంగల్ పోలీసులు ఈ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పాత నేరాలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలతో రౌడీషీటర్లకు స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు.

# ఒత్తిడిని తగ్గించుకోవాలంటే ఏం చేయాలో తెలుసా?

ఈ రోజుల్లో ఉద్యోగ రీత్యా లేదా ప్రేమ, డబ్బు లేదా ఫ్యామిలీ పరంగా ఏదయినా కారణం చేత చాలామంది టెన్షన్ లేదా ఒత్తిడికి గురవుతారు. దీని వలన మన మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది. ప్రతి చిన్న దానికి ఎక్కువగా ఆలోచించడం వలన కూడా టెన్షన్, ఒత్తిడి వంటివి పెరుగుతాయి. మనం ఇతరులతో ఎలా మాట్లాడాలి వారు మనకు ఎలా స్పందిస్తారో ముందుగా ఊహించుకొని మనం అనుకున్న అంచానాలు రీచ్ అవ్వకపోయినా ఒత్తిడికి గురవుతారు. కాబట్టి మనం ప్రతి విషయంలో ఎలా జరిగిన దానిని స్వీకరించగలగాలి అంతేగాని దాని గురించి ఆలోచిస్తూ ఉండకూడదు. మన మూడ్ సరిగ్గా లేకపోయిన ఆ సమయంలో మనం తీసుకునే నిర్ణయాలు చెడుగా ఉంటాయి. దీని వలన మనం అవతలివారిలో నెగిటివిటీ ని పెంచిన వారమవుతాము. తరువాత మనం వారు మన గురించి ఏమి ఆలోచిస్తున్నారో అని అనుకుంటూ ఉంటాము ఇలా ఆలోచనలతో ఒత్తిడికి గురవుతాము. కాబట్టి మన మూడ్ బాగోలేనప్పుడు ఎటువంటి నిర్ణయాలు తీసుకోకపోవడమే మంచిది. లావుగా ఉన్నామని లేదా సన్నగా ఉన్నామని లేదా ఏదయినా మానసిక, శారీరక సమస్య వచ్చినా కొందరు చాలా బాధపడుతుంటారు. అంతే కానీ సమస్యకు పరిష్కారం వెతకరు. కాబట్టి మనం ఏదయినా సమస్య వచ్చినప్పుడు బాధపడకుండా దానికి పరిష్కారం వెతకాలి. ఈ మధ్య చాలామంది దానిలోనే సినిమాలు, సీరియళ్లు, షోస్ చూస్తున్నారు కాబట్టి దీని వలన మనం ఎక్కువ సమయం స్క్రీన్ మీద గడుపుతున్నారు. దీని వలన మెంటల్ హెల్త్ ఇష్యూస్ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి



మనం లో సినిమాలు, సిరీస్ లు చూసేటప్పుడు మద్యమద్యలో బ్రేక్ ఇస్తూ ఉండాలి దాని వలన మన ఆరోగ్యానికి మంచిది. ఒత్తిడి వలన మనకు గుండె సమస్యలు, ఆస్తమా, హైపర్ టెన్షన్, జుట్టు రాలడం వంటి సమస్యలు వస్తాయి. ఒత్తిడిని, టెన్షన్ ను తగ్గించుకోవడానికి మనం మొదట ఎక్కువగా ఆలోచించడం తగ్గించు కోవాలి. ఇంకా యోగా, ధ్యానం వంటివి చేస్తూ ఉండాలి. వీటి వలన రిలీఫ్ గా ఉంటుంది.

# రాణించిన బ్యాటర్లు... కోల్ కతాపై సీఎస్కే భారీ స్కోరు



కోల్‌కతాతో మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ భారీ స్కోరు 20 ఓవర్లలో 5 వికెట్లకు 192 పరుగులు చేసిన సీఎస్కే 48 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచిన సంజూ శాంసన్ మెరుపు ఇన్నింగ్స్ ఆడిన ఆయుష్ మ్హాత్రే, రాణించిన బ్రెవిస్ కోల్‌కతా బౌలర్లలో కార్తీక్ త్యాగికి రెండు వికెట్లు ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా కోల్‌కతా నైట్ రైడర్స్‌తో మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ భారీ స్కోరు సాధించింది. చెపాక్ స్టేడియం వేదికగా టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై, నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. ఫలితంగా కోల్‌కతా ముందు 193 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. చెన్నై బ్యాటర్లలో సంజూ శాంసన్ (48) టాప్ స్కోరర్‌గా నిలిచాడు.సీఎస్కే ఇన్నింగ్స్ ఆరంభంలోనే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (7) వికెట్‌ను కోల్పోయింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన ఆయుష్ మాత్రే చెలరేగాడు. కేవలం 17 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లతో 38 పరుగులు చేసి స్కోరు బోర్డుకు ఊపు తెచ్చాడు. మరోవైపు సంజూ శాంసన్ నిలకడగా ఆడి 32 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 48 పరుగులు చేసి కీలక ఇన్నింగ్స్ ఆడాడు.ఆ తర్వాత డివాల్డ్ బ్రెవిస్ (41), సర్ఫరాజ్ ఖాన్ (23) కూడా రాణించడంతో చెన్నై భారీ స్కోరు దిశగా సాగింది. పవర్ ప్లేలో చెన్నై వికెట్ నష్టానికి 72 పరుగులు చేసి శుభారంభం అందుకుంది.కోల్‌కతా బౌలర్లలో కార్తీక్ త్యాగి రెండు వికెట్లు తీశాడు. సునీల్ నరైన్, అనుకుల్ రాయ్ తలో వికెట్ పడగొట్టారు. ముఖ్యంగా నరైన్ 4 ఓవర్లలో కేవలం 21 పరుగులే ఇచ్చి కట్టుదిట్టంగా బౌలింగ్ చేశాడు. అయితే వైభవ్ అరోరా 4 ఓవర్లలో 55 పరుగులు ఇచ్చి ధారాళంగా పరుగులు సమర్పించుకున్నాడు.

# సీఎస్‌కేతో కీలక పోరు: టాస్ గెలిచిన కోల్‌కతా

టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న కోల్‌కతా గత ఓటమి నిరాశపరిచినా ఆత్మవిశ్వాసం తగ్గలేదన్న రహానే ఢిల్లీపై విజయం మంచి ఉత్సాహాన్నిచ్చిందన్న రుతురాజ్ కోల్‌కతా జట్టులోకి వరుణ్ చక్రవర్తి.. చెన్నైలో మార్పుల్లేవ్ రెండు జట్ల ఆటగాళ్ల వివరాలు వెల్లడి ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే), కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) మధ్య కీలక పోరుకు రంగం సిద్ధమైంది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో మంగళవారం జరుగుతున్న ఈ 22వ మ్యాచ్‌లో టాస్ గెలిచిన కోల్‌కతా కెప్టెన్ అజింక్య రహానే బౌలింగ్ ఎంచుకున్నాడు. పాయింట్ల పట్టికలో చివరి స్థానాల్లో ఉన్న ఈ రెండు జట్లకు ఈ మ్యాచ్ అత్యంత కీలకంగా మారింది.టాస్ గెలిచిన అనంతరం రహానే మాట్లాడుతూ, "మేము ముందుగా బౌలింగ్ చేయాలనుకుంటున్నాం. గత మ్యాచ్ ఫలితం మాకు అనుకూలంగా రాకపోయినా, మేము ఆడిన తీరు జట్టులో ఆత్మవిశ్వాసం నింపింది. ఈ ఫార్మాట్‌లో చిన్న చిన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం చాలా ముఖ్యం. సానుకూల దృక్పథంతో బరిలోకి దిగుతున్నాం. బంతితో శుభారంభం చేసి, లక్ష్యాన్ని ఛేదించాలని భావిస్తున్నాం" అని తెలిపాడు. మెగా వేలం తర్వాత సరైన జట్టు కూర్పును కనుగొనడం సవాలుగా ఉందని, గాయాలు కూడా ఇబ్బంది పెట్టాయని అన్నాడు. ఈ మ్యాచ్ కోసం ఒకే మార్పు చేశామని, నవదీప్ సైనీ స్థానంలో వరుణ్ చక్రవర్తి జట్టులోకి వచ్చాడని స్పష్టం చేశాడు.చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మాట్లాడుతూ, తాము కూడా టాస్ గెలిస్తే బౌలింగ్ ఎంచుకునేవాళ్లమని చెప్పాడు. "పిచ్ పెద్దగా మారదు కాబట్టి టాస్ ఓడిపోవడం వల్ల పెద్ద తేడా ఉండదు. తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు చేయడం సవాలుతో కూడుకున్నదే. కానీ, వికెట్ బ్యాటింగ్‌కు అనుకూలంగా కనిపిస్తోంది. గత మ్యాచ్‌లో ఢిల్లీపై 210 పరుగులను కాపాడుకోవడం మాలో ఎంతో ఆత్మవిశ్వాసం నింపింది. మా బౌలర్లు, ఫీల్డర్లు అద్భుతంగా రాణించారు. బ్రెవిస్ తిరిగి రావడం, జేమీ కీలక ఓవర్లు వేయడంతో మా జట్టు కూర్పు కుదురుకుంటోంది. ఎలాంటి మార్పులు లేకుండా అదే జట్టుతో ఆడుతున్నాం" అని ధీమా వ్యక్తం చేశాడు.వరుసగా మూడు ఓటముల తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్‌పై 23 పరుగులతో గెలిచిన చెన్నై, ఈ మ్యాచ్‌కు పూర్తి ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతోంది. ఆ మ్యాచ్‌లో సంజూ శాంసన్ అజేయంగా 115 పరుగులు చేయగా, యువ ఆటగాడు ఆయుష్ మాత్రే 59 పరుగులతో రాణించారు. బౌలింగ్‌లో జేమీ ఓవర్టన్ 4 వికెట్లతో చెలరేగడం జట్టుకు కలిసొచ్చింది. సొంత మైదానంలో మరోసారి అదే ప్రదర్శనను పునరావృతం చేయాలని సీఎస్కే భావిస్తోంది.మరోవైపు, అజింక్య రహానే నేతృత్వంలోని కోల్‌కతా ఈ సీజన్‌లో ఇంకా బోణీ కొట్టలేదు. ఆడిన మూడు మ్యాచ్‌లలో ఓడిపోగా, ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. కీలక సమయాల్లో నిలకడగా రాణించడంలో విఫలమవుతున్న కేకేఈఆర్... ఈ మ్యాచ్‌లోనైనా గెలుపు ఖాతా తెరవాలని పట్టుదలగా ఉంది.టాస్ గెలిచిన అనంతరం రహానే మాట్లాడుతూ, "గత మ్యాచ్‌లో బాగా ఆడినా ఫలితం అనుకూలంగా రాలేదు. కానీ ఆ ప్రదర్శన ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసం నింపింది. ఈ మ్యాచ్‌లో లక్ష్యాన్ని ఛేదించాలని భావిస్తున్నాం" అని చెప్పాడు. చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మాట్లాడుతూ, తాము కూడా ఆత్మవిశ్వాసంతో ఉన్నామని, గత మ్యాచ్‌లో గెలిచిన జట్టుతోనే బరిలోకి దిగుతున్నట్లు స్పష్టం చేశాడు.చెన్నై సూపర్ కింగ్స్: సంజూ శాంసన్ (వికెట్ కీపర్), రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), ఆయుష్ మాత్రే, సర్ఫరాజ్ ఖాన్, శివమ్ దూబే, డెవాల్డ్ బ్రెవిస్, జేమీ ఓవర్టన్, నూర్ అహ్మద్, అన్షుల్ కంబోజ్, గుర్జప్నీత్ సింగ్, ఖలీల్ అహ్మద్.కోల్‌కతా నైట్ రైడర్స్: అజింక్య రహానే (కెప్టెన్), అంగ్‌క్రిష్ రఘువంశీ (వికెట్ కీపర్), కామెరాన్ గ్రీన్, రింకూ సింగ్, రోవ్‌మన్ పావెల్, రమణ్‌దీప్ సింగ్, సునీల్ నరైన్, అనుకుల్ రాయ్, వరుణ్ చక్రవర్తి, కార్తీక్ త్యాగి, వైభవ్ అరోరా.



# సన్‌రైజర్స్‌కు గుడ్ న్యూస్.. తిరిగి రానున్న కెప్టెన్ పాట్ కమిన్స్



సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులోకి తిరిగి రానున్న కెప్టెన్ పాట్ కమిన్స్ ఫిట్‌నెస్ టెస్ట్ పాసైతే చెన్నైతో మ్యాచ్‌కు అందుబాటులో ఉండే అవకాశం ఏప్రిల్ 17న కమిన్స్ హైదరాబాద్ రానున్నట్లు సమాచారం వెన్నునొప్పి కారణంగా కొన్ని మ్యాచ్‌లకు దూరమైన ఆస్ట్రేలియా పేసర్ ప్రస్తుతం ఇషాన్ కిషన్ సారథ్యంలో నాలుగో స్థానంలో ఉన్న హైదరాబాద్ ఐపీఎల్ 2026 సీజన్‌లో నిలకడగా రాణిస్తున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్ హెచ్) జట్టుకు భారీ శుభవార్త అందింది. గాయం కారణంగా జట్టుకు దూరమైన రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ తిరిగి జట్టులో చేరనున్నాడు. ఏప్రిల్ 18న హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌తో జరగనున్న కీలక మ్యాచ్‌కు ఒక రోజు ముందు, అంటే ఏప్రిల్ 17న కమిన్స్ హైదరాబాద్ రానున్నాడు.క్రిక్‌బజ్ కథనం ప్రకారం, కమిన్స్ బుధవారం స్వదేశంలో ఫిట్‌నెస్ పరీక్షకు హాజరవుతాడు. అందులో పాసైతే, అతడు తిరిగి జట్టుతో చేరి ఆడే అవకాశం ఉంది. ఈ విషయంపై ఫ్రాంచైజీ వర్గాలు ఆశాభావంతో ఉన్నాయి. "అతడు టెస్టులో పాసై, క్రికెట్ ఆస్ట్రేలియా నుంచి ఎన్ఓసీ పొందుతాడని ఆశిస్తున్నాం" అని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.సీజన్ ప్రారంభానికి ముందు భారత్‌కు వచ్చినప్పటికీ, కమిన్స్ ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఏప్రిల్ 2న కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్ తర్వాత వెన్నునొప్పి స్కానింగ్ కోసం అతడు ఆస్ట్రేలియాకు తిరిగి వెళ్లాడు. యాషెస్ సిరీస్ తర్వాత కమిన్స్ ఒక్క మ్యాచ్ కూడా ఆడకపోవడం, ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్‌నకు కూడా దూరం కావడం గమనార్హం.కమిన్స్ గైర్హాజరీలో ఇషాన్ కిషన్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. అతని సారథ్యంలో హైదరాబాద్ ఇప్పటివరకు ఆడిన ఐదు మ్యాచ్‌లలో రెండింటిలో గెలిచి, పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. సోమవారం జరిగిన మ్యాచ్‌లో టేబుల్ టాపర్ రాజస్థాన్ రాయల్స్‌పై 57 పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించి మంచి ఊపు మీదుంది. ఇప్పుడు కమిన్స్ రాక జట్టుకు మరింత బలాన్ని చేకూర్చనుంది.

# ఐపీఎల్ ఆటగాడిపై రెండేళ్ల నిషేధం విధించిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు



ఐపీఎల్ కోసం పీఎస్ఎల్‌ను వీడిన బ్లెస్సింగ్ ముజరబానీ జింబాబ్వే పేసర్‌పై రెండేళ్ల పాటు పీసీబీ నిషేధం పీఎస్ఎల్‌లో ఆడాల్సి ఉండగా కేకేఆర్ జట్టుకు మారిన వైనం ఒప్పంద ఉల్లంఘన కారణంగానే ఈ చర్యలన్న పాక్ బోర్డు కేకేఆర్ తరఫున ఇప్పటికే రెండు మ్యాచ్‌లు ఆడిన ముజరబానీ ఐపీఎల్ కోసం, పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్-ఎల్)కు చివరి నిమిషంలో దూరమైన జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజరబానీపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) కఠిన చర్యలు తీసుకుంది. పీఎస్ఎల్‌లో రెండేళ్ల పాటు ఆడకుండా అతనిపై నిషేధం విధిస్తున్నట్టు అధికారికంగా ప్రకటించింది. వాస్తవానికి, 29 ఏళ్ల ముజరబానీ ఐపీఎల్, పీఎస్ఎల్ వేలంలో అమ్ముడుపోలేదు. అయితే, పీఎస్-ఎల్ ఫ్రాంచైజీ ఇస్లామాబాద్ యునైటెడ్ అతడిని రీప్లేస్‌మెంట్ ప్లేయర్‌గా తీసుకుంది. కానీ, అదే సమయంలో కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) కూడా ముస్తాఫిజుర్ రెహ్మాన్ స్థానంలో అతడిని జట్టులోకి తీసుకుంటున్నట్టు ప్రకటించింది. దీంతో ముజరబానీ పీఎస్ఎల్ కాకుండా ఐపీఎల్‌లో ఆడేందుకే మొగ్గు చూపాడు.ఈ పరిణామంపై క్రమశిక్షణ చర్యలు చేపట్టిన పీసీబీ, ముజరబానీపై రెండేళ్ల నిషేధం విధించింది. ఒప్పందాలను ఉల్లంఘించడం, క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించడం వంటి కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు వివరించింది. పీఎస్-ఎల్ ప్రతిష్ఠను, వృత్తిపరమైన వాతావరణాన్ని కాపాడేందుకే ఈ కఠిన చర్యలు అవసరమని పేర్కొంది. గత ఏడాది కూడా ఇలాగే ప్రవర్తించిన కార్బిన్ బాష్‌పై పీసీబీ ఏడాది పాటు నిషేధం విధించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా, ముజరబానీ ఇప్పటికే కేకేఆర్ తరఫున రెండు మ్యాచ్‌లు ఆడాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో నాలుగు వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. ముజరబానీతో పాటు స్పెన్సర్ జాన్సన్, దసున్ షనక కూడా పీఎస్ఎల్ ఒప్పందాలను వదులుకుని ఐపీఎల్‌లో చేరారు. వీరిపై పీసీబీ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



## ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ మూవీ క్రేజీ అప్‌డేట్:

## అలియా భట్, షాహిద్ కపూర్‌లతో భారీ స్కెచ్!

కీలక పాత్ర కోసం అలియాను చిత్రబృందం సంప్రదించినట్టు సమాచారం విలన్ పాత్ర కోసం తెరపైకి షాహిద్ కపూర్ పేరు గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్, సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న భారీ యాక్షన్ ఎంటర్టైనర్ (వర్కింగ్ టైటిల్: డ్రాగన్) కోసం చిత్రబృందం భారీ తారాగణాన్ని రంగంలోకి దింపుతోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్ కీలక పాత్రలో నటించనున్నట్లు తెలుస్తోంది. 'ఆర్ఆర్ఆర్' తర్వాత ఎన్టీఆర్-అలియా జోడీని మళ్ళీ వెండితెరపై చూడాలని ఆశపడుతున్న అభిమానులకు ఇది తీపి కబురు. ఇప్పటికే చిత్రబృందం ఆమెతో సంప్రదింపులు జరిపిందని, అలియా కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి.మరోవైపు, ఈ సినిమాలో పవర్‌ఫుల్ విలన్ పాత్ర కోసం బాలీవుడ్ నటుడు షాహిద్ కపూర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. మొదట ఈ పాత్ర కోసం మలయాళ నటుడు టొవినో థామస్‌ను అనుకున్నప్పటికీ, డేట్స్ సర్దుబాటు కాకపోవడంతో ఆయన తప్పుకున్నారు. ఇప్పుడు షాహిద్ కపూర్‌ను విలన్‌గా చూపించి పాన్-ఇండియా స్థాయిలో సినిమాపై అంచనాలు పెంచాలని ప్రశాంత్ నీల్ ప్లాన్ చేస్తున్నారట. ఈ భారీ తారాగణంపై అధికారిక ప్రకటన వస్తే, ఈ ప్రాజెక్ట్ బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టించడం ఖాయమని అభిమానులు అంటున్నారు.

## తొలిసారి అలాంటి పాత్ర చేస్తున్నా:

## 'లీసా'పై అనన్య ఆసక్తికర వ్యాఖ్యలు

అనన్య నాగళ్ల నటిస్తున్న 'లీసా' మూవీ ఫస్ట్ లుక్ విడుదల హీరోయిన్లకు ఇలాంటి పవర్‌ఫుల్ పాత్రలు అరుదుగా వస్తాయన్న అనన్య ప్రస్తుతం చివరి దశలో ఉన్న 'లీసా' చిత్రం షూటింగ్ 'లీసా'లో తన పాత్ర చాలా వైవిధ్యంగా అనిపించిందన్న అనన్య టాలీవుడ్ యువ నటి అనన్య నాగళ్ల ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'లీసా'. జవహర్ లాల్ రాజు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను, టైటిల్‌ను నిన్న హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో చిత్ర బృందం విడుదల చేసింది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం చివరి దశలో ఉంది. ఈ సందర్భంగా అనన్య నాగళ్ల మాట్లాడుతూ, కథ విన్న వెంటనే ఈ సినిమా చేయడానికి అంగీకరించానని తెలిపారు. "ఒక నటిగా నా పాత్రకు ప్రాధాన్యత ఉందా, కొత్తగా ఏం చేయగలను అని ఆలోచిస్తాను. 'లీసా'లో నా పాత్ర చాలా వైవిధ్యంగా అనిపించింది. హీరోయిన్లకు ఇలాంటి పవర్‌ఫుల్ పాత్రలు దొరకడం చాలా అరుదు. అందుకే వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాను" అని ఆమె వివరించారు. ఈ సినిమా తన కెరీర్‌లో కచ్చితంగా గుర్తుండిపోయే చిత్రంగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సినిమాటోగ్రాఫర్ సతీష్ రెడ్డి అందించిన విజువల్స్ గురించి ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. "గతంలో నేను నటించిన ఏ సినిమా విజువల్స్ చూసి కూడా ఇంతలా ఎగ్జైట్ కాలేదు. ఆయన పనితనం చూశాక నటిగా ఇంకా బాగా చేయాలనే స్ఫూర్తి కలిగింది," అని అనన్య కొనియాడారు. తెల్లవారుజాము వరకు షూటింగ్ చేస్తూ చిత్ర బృందం ఎంతో కష్టపడిందని ఆమె గుర్తుచేసుకున్నారు.





# నివేదా పేతురాజ్ సెకండ్ ఇన్నింగ్స్: కెరీర్‌పై మళ్లీ ఫోకస్

గతంలో రజిత్ ఇబ్రాన్‌తో ప్రేమలో పడ్డ నివేదా తాజాగా మరో అమ్మాయితో నిశ్చితార్థం చేసుకున్న రజిత్ మళ్లీ సినిమాల్లో బిజీ కావాలనుకుంటున్న నివేదా 'మెంటల్ మదిలో', 'చిత్రలహరి' వంటి చిత్రాలతో టాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్న నివేదా పేతురాజ్, వ్యక్తిగత కారణాలతో సినిమాలకు విరామం ఇచ్చి ఇప్పుడు మళ్లీ కెరీర్‌పై దృష్టి సారించింది. ఒకప్పుడు వరుస అవకాశాలతో బిజీగా ఉన్న ఈ నటి, బిజినెస్ మేన్ రజిత్ ఇబ్రాన్‌తో ప్రేమలో పడి 2023లో వెండితెరకు దూరమయింది. పెళ్లి చేసుకోబోతున్నట్టు ఇద్దరూ హింట్ కూడా ఇచ్చారు. ఈ తరుణంలో మనస్పర్థల కారణంగా వీరిద్దరూ విడిపోయారు. తాజాగా రజిత్ మరో అమ్మాయితో నిశ్చితార్థం చేసుకోవడంతో, నివేదా తన గతాన్ని వదిలేసి మళ్లీ సినిమాల్లో బిజీ అవ్వాలని నిర్ణయించుకుంది. గతంలో స్టార్ హీరోలతో నటించిన నివేదా... ఇప్పుడు కథలో ప్రాధాన్యత ఉన్న ఎలాంటి పాత్రనైనా (క్యారెక్టర్ రోల్స్) చేయడానికి సిద్ధమని మేకర్స్‌కు సందేశాలు పంపుతున్నట్టు సమాచారం. ప్రేమ కోసం, ఎదుగుతున్న కెరీర్‌ను పణంగా పెట్టిన నివేదా పరిస్థితిని చూసి నెటిజన్లు సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. ప్రతిభ ఉన్న నటి కాబట్టి ఆమెకు మంచి కమ్‌బ్యాక్ లభిస్తుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com